క్లుప్తంగా

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి



వగ్గంపల్లెలో మిరప పంటను పరిశీలిస్తున్న హెచ్ఓ

పామూరు: మిర్చిని ఆశించే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉద్యానవన శాఖాధికారి కె.కుసుమ అన్నారు. మండలంలోని వగ్గంపల్లె పంచాయతీలో సాగుచేస్తున్న మిర్చిపంటలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ఓ కుసుమ మాట్లాడుతూ మిర్చి పంటను తామర పురుగు, వైరస్ తెగుళ్లు ఎక్కువగా ఆశించినట్లు గుర్తించామని, నివారించేందుకు పొలంలో ఎకరాకు 20 చొప్పున పసుపు, బులుగు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలన్నారు.

నేడు ఏపీయూడబ్ల్యూజే డైరీ ఆవిష్కరణ

సింగరాయకొండ: స్థానిక గంజి కళ్యాణ మండపంలో ఈనెల 13వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు ఏపీయూడబ్ల్యూజే కొండపి నియోజకవర్గ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ ఉంటుందని శుక్రవారం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

16 నుంచి రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు

మద్దిపాడు: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని గుండ్లసముద్రం రైతు భరోసా కేంద్రం ఆవరణలో ఈ నెల 16 నుంచి రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఎంపీపీ సంఘ జిల్లా అధ్యక్షుడు, ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, స్పేస్ విజన్ గ్రూప్స్ అధినేత తూమాటి వెంకట నరసింహారెడ్డి, వాకా సుబ్బారెడ్డి తెలిపారు. పోటీల్లో ప్రథమ బహుమతి రూ.1,00,000, ద్వితీయ బహుమతి రూ.90 వేలు, తృతీయ బహుమతి రూ.80 వేలు, నాల్గవ బహుమతి రూ.70 వేలు, వరుసగా 9 బహుమతులు అందజేస్తామన్నారు. శుక్రవారం గ్రౌండ్ చదును చేసే పనులను వారు పరిశీలించారు.

14 నుంచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

టంగుటూరు: సంక్రాంతి సంబరాల్లో భాగంగా రావూరి అయ్యవారయ్య మెమోరియల్ సహకారంతో ఈ నెల 14, 15, 16 తేదీల్లో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అశోక్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండో బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు, నాల్గవ బహుమతి రూ.7 వేలను మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా అందజేస్తామన్నారు. పూర్తి వివరాలకు 8919591417 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

టంగుటూరు: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మండలంలోని జమ్ములపాలెం, టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఎంఈఓ-2 తన్నీరు బాలాజీ, విద్యార్థులు, స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసు, జమ్ములపాలెం పంచాయతీ కార్యదర్శి అరుణకుమారి, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో సత్తా చాటాలి



క్రికెట్‌పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై, హెచ్ఎం

సీఎస్‌పురం(పామూరు): యువత క్రీడల్లో సత్తా చాటాలని ఎస్సై పి.అనిల్‌కుమార్, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం షేక్.ఖాదరున్నీసాబేగం అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం కేఎస్.రాయల్, ఎస్.వి.ప్రసాద్ 3 జిల్లాస్థాయి క్రికెట్‌పోటీలను వారు ప్రారంభించారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో స్నేహపూర్వక వాతావరణంలో క్రీడల్లో పాల్గొనాలన్నారు. హరి, వెంకటేష్, రమేష్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

పోటాపోటీగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

మద్దిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మద్దిపాడు యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. కబడ్డీ సీనియర్స్ విభాగంలో బొమ్మిరెడ్డిపల్లె, తాళ్లూరు మధ్య పోటీ జరుగగా బొమ్మిరెడ్డిపల్లె టీమ్ గెలుపొందింది. అలాగే భగీరథ పొదిలి బౌన్సర్స్ మధ్య జరిగిన పోటీలో భగీరథ టీమ్ విజయం సాధించింది. జూనియర్ విభాగంలో ధర్మవరం, తాళ్లూరు టీమ్‌ల మధ్య జరిగిన పోటీలో ధర్మవరం టీమ్ గెలుపొందింది. అలాగే పెదారికట్ల, గంగపాలెం టీమ్‌ల మధ్య జరిగిన పోటీలో పెదారికట్ల గెలుపొందినట్లు కార్యనిర్వాహకులు తెలిపారు.

ఇంటి వద్దకే వైద్యసేవలు

వెలిగండ్ల: ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీడీఓ టి. సుకుమార్ అన్నారు. మండలంలోని పి. నాగులవరం జెడ్పీహైస్కూల్‌లో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ టి. సుకుమార్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు.

పీసీపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అత్యాల జపన్య కోరారు. మండల పరిధిలోని తలకొండపాడులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో పేదలందరికీ మెరుగైన వైద్యం అందుతోందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఒకటో సచివాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత మెడికల్ క్యాంప్‌ను వారు ప్రారంభించారు. డాక్టర్ రుబీనా, డాక్టర్ జి.హేమసుధ, డాక్టర్ భరత్, శ్రీనివాస్‌గౌడ్‌లు 347 మందికి సాధారణ వ్యాధులు, కంటి సంబంధిత సమస్యలకు పరీక్షలు నిర్వహించగా ఎంపీపీ, ఎంపీడీఓ నాయకులు వారికి మందులు పంపిణీచేశారు. ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పి. నాగులవరంలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ సుకుమార్



మందులు పంపిణీ చేస్తున్న జేసీఎస్ కన్వీనర్ రామచంద్రరావు

139 మందికి వైద్య పరీక్షలు

జరుగుమల్లి: మండల పరిధిలోని పచ్చవ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరం నిర్వహించారు. జగనన్న సురక్ష వైద్య శిబిరంలో వైద్యులు కె.కిరణ్ కుమార్, పి. నిఖిల్ కుమార్ రోగలుకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 139 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జె.నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, సర్పంచ్ కొండాబత్తిన కృష్ణయ్య, సచివాలయ సెక్రటరీ సవలం శాంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన గ్రామాలే లక్ష్యం

పొన్నలూరు: జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం ద్వారా ఆరోగ్యవంతమైన గ్రామాల కోసం ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తోందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు పేర్కొన్నారు. మండలంలోని ఉప్పలదిన్నె గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, ఎంపీడీవో కల్పన, మన్నెం రవణయ్య, మన్నెం పెదవెంకటేశ్వర్లు, దగ్గుమాటి శ్రీను, పీహెచ్‌సీ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఉప్పలదిన్నెలో మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ



మెడిసిన్ కిట్లను అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, వైద్యులు



తలకొండపాడులో మాట్లాడుతున్న ఎంపీపీ జపన్య

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు చారిత్రక ఘట్టం



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: విజయవాడ నడిబొడ్డున రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహం, స్మృతి వనం ఏర్పాటు దేశ చరిత్రలోనే చారిత్రక ఘట్టమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఒంగోలు బస్టాండ్‌లో డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నట్లు చెప్పారు. సామాజిక న్యాయం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. రూ.400 కోట్లతో విజయవాడలోని స్వరాజ్ మైదానంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ జరుగుతుందని తెలిపారు. ఈనెల 19న జరిగే విజయవాడలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జరిగే అంబేడ్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్ మాణిక్యరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు చింతంగుంట్ల కిషోర్, జి.అబ్రహం లింకన్, బీసీ సెల్ నాయకులు మాలీ, కంటు గురవయ్య, ద్రోణాదుల చెంచులు, చెరుకూరి కాశయ్య, చొప్పరపు తిరుపతయ్య, తొగురు పిచ్చయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, ఎస్‌కే జిలానీ, జానీ, బొట్టు శ్రీను, రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, సయ్యద్ రిజ్వానా ఖాలక్, డాక్టర్ రసూల్, ఎస్‌కే ఖాజా, మీరావలి, చింతం శ్రీను, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, దేవకి రాజీవ్, దేవరాజ్, మేకల మాల్యాద్రి, గుర్రం మాల్యాద్రి చౌదరి, మున్నా, మన్సూర్, యోగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి

ఉలవపాడు: ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని ఎంపీడీఓ విజయ, ఈఓపీఆర్డీ చెంచమ్మ, ఎంఈఓ ప్రసాదరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సామాజిక సమతా సంకల్ప కార్యక్రమంలో భాగంగా ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడారు. సోషల్ జస్టిస్ అంటే గుర్తుకు వచ్చేది అంబేడ్కర్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 19న విజయవాడలో 1250 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రం అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. మండలకోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, ఏపీఎం నవీన్, సర్పంచ్ లతాచంద్రశేఖర్, పార్టీ కన్వీనర్ పోతురాజు తోపాటు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వీఓఏలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా



సింగరాయకొండ-ఊళ్లపాలెం కబడ్డీ జట్టు



క్రికెట్‌లో గెలిచిన పైడిపాడు టీంతో ఎంపీడీవో జలజాక్షి



కబడ్డీలో విజయం సాధించిన ఆలకూరపాడు జట్టు

జరుగుమల్లి: మండల కేంద్రమైన జరుగుమల్లిలో ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలను ఎంపీడీవో కె. జలజాక్షి శుక్రవారం ప్రారంభించారు. క్రికెట్ పోటీల్లో 8 టీంలు పాల్గొనగా నందనవనం, తూమాడు, చింతలపాలెం, పైడిపాడు టీంములు గెలిచి సెమీస్‌కు వచ్చినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవోలు బత్తుల నాగేంద్రవదన్, డోలా శ్రీనివాసరావు, పీడీలు ప్రసాద్, హెప్సిబా, శ్రీనివాసులు, నర్రా కోటేశ్వరరావు, రమేష్, ఆలకూరపాడు వెంకట్రావు పాల్గొన్నారు.

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మహిళలు, పురుషులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పురుషుల విభాగంలో ఊళ్లపాలెం జట్టు విజేతగా నిలవగా, పాతసింగరాయకొండ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. మహిళల విభాగంలో పాకల జట్టు విజేతగా నిలవగా, పాకల జట్టు రన్నర్స్‌గా నిలిచింది. ఎంపీడీవో షేక్ జమీఉల్లా, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం

టంగుటూరు/పొన్నలూరు: గ్రామీణ ప్రాంత యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు పేర్కొన్నారు. పొన్నలూరులో శుక్రవారం మండలస్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, తహశీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీఓ కల్పన, హెచ్ఎం వెంకట్రావు, పీడీ చిరంజీవిరెడ్డి, కార్యదర్శి హరినారాయణ, కొలనేని మాలకొండయ్య, దద్దాళి మాల్యాద్రి, ముదివర్తి శివ, జడ భరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



పొన్నలూరులో క్రీడాకారులను పరిచయం చేస్తుకుంటున్న అధికారులు, నాయకులు

– గ్రామీణ ప్రాంతంలో క్రీడలను ప్రోత్సాహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేసిందని టంగుటూరు ఎంపీడీఓ రత్నజ్యోతి అన్నారు. మండలంలోని వల్లూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జమ్ములపాలెం పంచాయతీ కార్యదర్శి అరుణకుమారి, పీడీలు వెంకట్రావు, అరుణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.





సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కనిగిరి పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలకు మహిళలు భారీ ఎత్తున హాజరై రంగవల్లులు తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీలకు హాజరైన ప్రతి మహిళకు ఎమ్మెల్యే చీరలు అందజేశారు.





విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలి



పోటీలను ప్రారంభిస్తున్న హుసేన్‌రెడ్డి

పామూరు: యువత విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య అన్నారు. సంక్రాంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మండలంలోని వగ్గంపల్లెలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని క్రీడాస్ఫూర్తితో మెలిగి టోర్నీని విజయవంతం చేయాలన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎలికా అచ్చయ్య, గంటా రమణయ్య, జె.గోవిందయ్య, బద్దిపూడి మార్కు, సూరిపోగు మాల్యాద్రి, శ్రీరాం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల ఘన స్వాగతం



విజయసాయిరెడ్డి, సురేష్, జూపూడికి క్రేన్‌తో భారీ గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

సాక్షి నెట్‌వర్క్: కొండపిలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తల పరిచయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, సామాజిక న్యాయ సలహాదారుడు జూపూడి ప్రభాకరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా వారికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగత పలికి, గజమాలలతో సత్కరించారు.



విజయసాయిరెడ్డి, సురేష్‌ను గజమాలతో సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ సామంతుల



విజయసాయిరెడ్డిని గజమాలతో సత్కరించిన నాయకులు

150 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ



నివేశనాస్థల పట్టాలు పంపిణీచేస్తున్న తహసీల్దార్ నాగూర్‌మీరా

సీఎస్‌పురం(పామూరు): అర్హతే ప్రామాణికంగా ఇళ్లులేని పేదలకు నివేశనా స్థల పట్టాలు ఇవ్వడంతో పాటు కాలనీలు మంజూరు చేస్తామని తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం మండలంలోని పలు పంచాయతీల పరిధిలోని పేదలకు మంజూరైన నివేశనా స్థల పట్టాలను తహసీల్దార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో స్థలం మంజూరుతో పాటు కాలనీలు మంజూరు చేస్తుందన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పీసీపల్లి: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అత్యాల జపన్య కోరారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వెంగళాయపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రైతులు సాగులో అత్యాధుక టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డ్రోన్‌తో పురుగు, ఎరువులను పంటలపై పిచికారీ చేయించారు. లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు అందజేశారు.

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఎంపీడీవో సీహెచ్.రామచంద్రరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. ఎస్‌పురంతోపాటు మండలంలోని పెదగోగులపల్లె పంచాయతీల్లో శుక్రవారం సర్పంచ్‌లు శ్రీరామ పద్మావతి, ఎలికపాటి నాగేంద్రల అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీచేశారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈఓపీఆర్‌డీ కే.సుందరరామయ్య, వైఎస్సాఆర్‌సీపీ సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్రా



వెలిగండ్లలో బ్యాడ్మింటన్ పోటీలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ



పీసీపల్లిలో విజేతలను అభినందిస్తున్న అధికారులు, నాయకులు

వెలిగండ్ల: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీడీఓ టి. సుకుమార్ అన్నారు. స్థానిక జెడ్పీహైస్కూల్‌లో బ్యాడ్మింటన్, ఖోఖో పోటీలను ప్రారంభించారు. తొలుత ఎంపీడీఓ సుకుమార్, ఎంఈఓలు డి. రామిరెడ్డి, దాసుప్రసాద్ బ్యాడ్మింటన్ ఆడారు. సర్పంచ్ టి. సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో కబడ్డీలో పెదయిర్లపాడు జట్టు, ఖోఖోలో మురుగమ్మి, క్రికెట్‌లో పీసీపల్లి జట్లు గెలుపొందాయి. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ క్రీడాకారులు పోటీల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. ఎంపీపీ అత్యాల జపన్య, సచివాలయ కన్వీనర్ శీలం సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.



హెచ్ఎంపాడులో బాడ్మింటన్ ఆడుతున్న జట్లు

హనుమంతునిపాడు: మండలంలో ఆడుదాం పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శుక్రవారం హనుమంతాపురం, దాసరిపల్లి, సీతారాంపురం, వేములపాడు, కొండారెడ్డిపల్లి సచివాలయ పరిధిలోని జట్లకు పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంపీడీఓ కె.లలిత, ఎంఈఓలు ఎస్.రమణయ్య, జి.పెద్దిరాజు పర్యవేక్షించారు.

స్పందనలో అర్జీలను పరిష్కరించాలి



స్పందనలో అర్జీలు తీసుకుంటున్న జేసీ శ్రీనివాసులు

జరుగుమల్లి: పలు సమస్యలపై స్పందనలో వచ్చిన అర్జీలను అధికారులు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు సిబ్బందిన ఆదేశించారు. శుక్రవారం జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందనలో ముఖ్య అతిథిగా జేసీ హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలపై స్పందించాలంటూ పలు గ్రామాల నుంచి ఫిర్యాదుదారులు అర్జీలు ఇచ్చారు. అత్యధికంగా 52 అర్జీలు విద్యుత్, రెవెన్యూ, పరిశుభ్రతపై వచ్చాయి. మండల పరిధిలోని జరుగుమల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ, కె.బిట్రగుంట గ్రామంలో అంబేడ్కర్‌నగర వాసులకు చాలా ఏళ్ల నుంచి శ్మశాన వాటిక లేదని అంత్య క్రియల సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. చింతలపాలెం గ్రామంలో 1.50 ఎకరాల శ్మశాన వాటిక భూమిని కొందరు ఆక్రమించారని దీంతో రోడ్డు పక్కనే దహన సంస్కారాలు చేయాల్సి వస్తోందని, సమస్య పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో జాలిరెడ్డి, ఒంగోలు ఆర్డీ ఓ విశ్వేశ్వరరావు, తహశీల్దార్ ఎస్. ఉషారాణి, ఎంపీడీవో కె. జలజాక్షి పాల్గొన్నారు.